క్లుప్తంగా

నేడు నాదెండ్లలో కావటి ఎన్నికల ప్రచారం

నాదెండ్ల: మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో గురువారం వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగమనోహర్ నాయుడు సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొననున్నట్లు జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు చెప్పారు. తహసీల్దార్ కార్యాలయ ప్రాంతం నుండి ప్రచారం ప్రారంభమౌతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

76 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి



నాదెండ్ల: మండలంలో వైఎస్సార్ పింఛన్ కానుక- సామాజిక భద్రతా పెన్షన్లు పంపిణీ బుధవారం ప్రారంభమయ్యాయి. సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను పంపిణీ చేశారు. బ్యాంకుల్లో ఆధార్‌లింక్ అయి ఉన్న లబ్ధిదారులకు వారికి ఖాతాల్లో జమ చేశారు. మండల పరిధిలో మొత్తం 9383 మంది లబ్ధిదారులుండగా, తొలిరోజు 76 శాతం పంపిణీ పూర్తి చేశారు.

బ్రహ్మన్నకు ఓటువేసి మళ్లీ గెలిపించుకోండి



ఈపూరు: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని బోడిశంబువారిపాలెం, బోడెపూడివారిపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గెలుపును ఆకాంక్షిస్తూ వైఎస్సార్ సీపీ యువనేత బొల్లా గిరిబాబు ఎన్నిక ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతీ గడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేసిన అభివృద్ధిని వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడును, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్‌ను ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బొల్లా గెలుపు - అభివృద్ధికి మలుపు



వినుకొండ(నూజెండ్ల): సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గెలుపును కాంక్షిస్తూ ఆయన కుటుంబసభ్యులు వినుకొండ రూరల్ మండలం నాగులవరం, నూజెండ్ల మండలం ములకలూరు గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే బొల్లా వినుకొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని కరపత్రాల రూపంలో అందజేశారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు కుమార్తె మణికుమారి, అల్లుడు, కోడలు స్వప్న ఇంటింటికీ తిరిగి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్చి పునర్నిర్మాణ పనులు ప్రారంభం

నాదెండ్ల: చందవరం గ్రామంలోని ఏపీ లూథరన్ చర్చిలో చర్చి పునర్నిర్మాణం సందర్భంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కొన్ని దశాబ్దాల క్రితం చర్చి నిర్మించారు. పునర్నిర్మాణ కార్యక్రమానికి చిలకలూరిపేట మార్కెట్ యార్డు చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. గ్రామస్తులు కలిసికట్టుగా చర్చి నిర్మించుకోవటం సంతోషకరమన్నారు. చర్చి ఫాస్టర్ జంగా రాజారావు, ఐజయ్య బాబు, జంగాల ప్రభాకరరావు, క్రాంతికుమార్, లోకయ్య, మదముత్తం రామారావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సంఘ పెద్దలు గొంటు శ్రీనివాసరెడ్డిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ మస్తాన్‌వలి, మేకతోటి జ్ఞానయ్య పాల్గొన్నారు.

కూటమి ముఠాను ఓటుతో తరిమికొట్టండి

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- వేర్వేరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిని తరిమికొట్టేందుకు ప్రజలందరూ ఏకం కావాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పిలుపునిచ్చారు. వినుకొండ రూరల్ మండలం వెంకుపాలెం, జాలలపాలెం, చాట్రగడ్డపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ఆయా గ్రామాల ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ 2014 నుంచి 19 వరకు వినుకొండ శాసన సభ్యుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భూకబ్జాలు, రేషన్ మాఫియా, మద్యం మాఫియా, నాసిరకం రోడ్లు వేసి వందల కోట్లు ప్రజాధనం కొల్లగొట్టారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేశామో ప్రజలు గమనించాలన్నారు.

నాడు-నేడు నిధుల కింద పాఠశాలల అభివృద్ధి, గ్రామ సచివాలయాల నిర్మాణంతో పాటు వందల కోట్ల సంక్షేమం పథకాల రూపంలో ప్రజలకు మేలు చేకూర్చినట్లు చెప్పారు. వినుకొండలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం, హార్టీ కల్చర్, అగికల్చర్ కళాశాలల ఏర్పాటు, కూరగాయల మార్కెట్ నిర్మాణం, కొండపైన ఘాట్‌రోడ్డు నిర్మాణం, స్టేడియం, వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో మండలాన్ని తనదైన శైలిలో అభివృద్ధి చేస్తామన్నారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న జీవీ ఆంజనేయులు అభివృద్ధి పనులను అడ్డుకోవడం తప్ప ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కూటమి అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో ఓటుతో ఓడించి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. వినుకొండలో మరోసారి వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నరసరావుపేట ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

దేవుని కృపతో విజయం సాధిస్తాం

- నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్
- హాజరైన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- నియోజకవర్గ దైవజనులతో ఆత్మీయ సమావేశం



నేతలకు ఆశీస్సులు అందిస్తున్న పాస్టర్లు

చిలకలూరిపేట: దేవుని కృప.. దైవజనుల నిండు మనసుతో చేసిన ప్రార్థనలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి దోహదపడుతుందని పార్టీ నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పాస్టర్ల ఆత్మీయ సమావేశం బుధవారం పట్టణంలోని ఓల్డ్ బ్యారన్‌నగర్ లో ఉన్న శ్రీ కన్వెన్షన్ హాల్ లో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి పి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పాల్గొన్నారు. ముందుగా పాస్టర్ల సమస్యలను వారు తెలుసుకున్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో క్రైస్తవ కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిని వివరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున ప్రతిష్ఠించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. పాస్టర్లకు గౌరవ వేతనం ప్రవేశపెట్టిన పార్టీ వైఎస్సార్ సీపీదేనని చెప్పారు. రానున్న ఎన్నికల్లో దైవజనులు, విశ్వాసులు క్రైస్తవులు సమిష్టిగా వైఎస్సార్ విజయానికి సహకరించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ ఆయా వర్గాలను పేదరికం నుంచి అభివృద్ధి దిశగా నడిపించేందుకు కృషి చేస్తున్న సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు అంతా అండగా ఉండి ఆశీర్వదించాలన్నారు. ఈ సందర్భంగా అతిథులను పాస్టర్లు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాస్టర్ బాలశౌరి, మరియదాసు, పోలు రాజు, పావని, అబ్రహం, మధు ఎడ్లపాడు, నాదెండ్ల నాదెండ్ల, చిలకలూరిపేట యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్స్, జెపిఎఫ్, యూపీఎఫ్, ఐపీఎఫ్, జి.హెచ్.పి.ఎఫ్ అధ్యక్షుడు బి.మోహనరావు, సంఘాలకు చెందిన దైవజనులు ఏఐసీసీ అధ్యక్షులు సి.హెచ్. మాణిక్యరావు తెలుగు బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు కె.శిఖామణి, వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ అధ్యక్షులు సాతులూరు కోటి పాల్గొన్నారు.

రేపు ఆత్మీయ సమావేశం

చిలకలూరిపేట: కుమ్మర, శాలివాహన, ప్రజాపతుల ఆత్మీయ సమావేశం ఈ నెల మూడో తేదీన నిర్వహిస్తున్నట్లు ఏపీ కుమ్మర యువ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపల్లి లలిత్ ప్రజాపతి తెలిపారు. సంఘ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. పట్టణంలోని ఎన్ఆర్‌టీ రోడ్డులో ఉన్న భారత్ పెట్రోల్ బంకు ఎదురు బ్యాంకు కాలనీలోని ప్రాంగణంలో ఈ ఆత్మీయ సమావేశం శుక్రవారం ఉదయం 11గంటలకు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో నియోజకవర్గ సంఘ అధ్యక్షుడు నిడమానూరు హనుమంతరావు, కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షుడు కొండవీటి ఆంజనేయులు, సంఘ కోశాధికారి ప్రత్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.

3వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

వినుకొండ(నూజెండ్ల): 2024-25 విద్యా సంవత్సరానికి ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో 3వ తరగతిలో ప్రవేశాలకు 2వ తరగతి పాసైన అభ్యర్థుల నుంచి దరకాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి. సరస్వతి తెలిపారు. వివరాలకు వినుకొండలోని ఎస్టీ వెల్ఫేర్ పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

వారికి ఓటమి భయం

యడ్లపాడు: రానున్న ఎన్నికల్లో టీడీపీ ఘోర పరాజయం పొందుతుందని ఊహించే ఆ పార్టీ నేతలు దాడులకు తెగబడుతున్నారని యడ్లపాడు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు ఘంటా శంకర్ విమర్శించారు. చిలకలూరిపేట మండలం ఈవూరి వారిపాలెం గ్రామంలో మంగళవారం రాత్రి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్నికల ప్రచారాన్ని గ్రామ టీడీపీ నాయకులు అడ్డు కోవడంపై తీవ్రంగా మండిపడ్డారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు.. రాష్ట్ర భవితకు చేదోడు

- వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్
- పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌తో కలిసి ఎన్నికలు ప్రచారం
- మానుకొండవారిపాలెం, పసుమర్రు గ్రామాల్లో రోడ్ షో



ప్రచార రథం ముందు పార్టీ కార్యకర్తల సందడి



ప్రచార రథం పై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న అనిల్‌కుమార్ యాదవ్, కావటి

చిలకలూరిపేట: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్ర భవితకు చేదోడు అందించాలని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. చిలకలూరిపేట పట్టణం విలీన గ్రామాలైన మానుకొండవారిపాలెం, పసుమర్రు గ్రామాల్లో బుధవారం రాత్రి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివ నాగ మనోహర్ నాయుడితో కలిసి పర్యటించారు. రెండు ప్రాంతాల్లోని పార్టీ నాయకులు, ప్రజలు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు సాదర ఆహ్వానం పలికారు. పార్టీ నాయకులతో పాటు జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదాతో కలిసి ఎన్నికల ప్రచార విజయరథంపై ఎక్కి రోడ్‌షో నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పార్టీ పతాకాలను ఎగరేస్తు డీజే సౌండ్ల నడుమ నృత్యాలు చేస్తూ ఎంతో ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రచారం రథంపై ఉండి నాయకులు ప్రసంగించారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాల అమలు, వాటిని గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ప్రభుత్వ పథకాలన్నీ ప్రజల ఇళ్ల ముంగిటకే చేర్చారన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయంతోపాటు మహిళలకు స్వయం ఉపాధి కల్పన చేసుకునేలా చేయూత పథకం ద్వారా నాలు గు విడతల్లో రూ.75 వేలు వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన వలంటీర్ల ద్వారా అవ్వాతాతలకు దివ్యాంగులకు వైఎస్సార్‌పెన్షన్ కానుకను ఇంటికి తెచ్చి అందించడం జరుగుతుందన్నారు. అనారోగ్యం కలిగిన, దీర్ఘ కాలిక రోగులకు, డయాలసిస్ చేయించుకునే వారికి రూ.5 నుంచి రూ.10వేల పెన్షన్ అందించి వారిపై వైద్యఖర్చుల భారాన్ని పడకుండా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఎక్కడా లంచాలకు తావులేకుండా, ఎవరి సిఫార్సులు అవసరం లేకుండా, అర్హతే ప్రామాణికంగా ఆయా పథకాలను కులమతాలు వ్యత్యాసాలు చూడకుండా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మానుకొండ మాధవిరెడ్డి, అక్కిరెడ్డి, కల్లి వెంకటరెడ్డి, షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.

రైతు ఉసురు తీసిన అప్పులు



బొల్లాపల్లి: అప్పుల బాధ తాళలేక ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన మండలంలోని పేరూరుపాడు గ్రామంలో జరిగింది. బండ్లమోటు ఎస్సై డి.చెన్నకేశవులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుర్రం చినకోటయ్య (42) ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది ఆత్మహత్యకు చెసుకుని మృతి చెందాడు. తనకున్న అర ఎకరం స్వంత పొలంతో పాటు మరో ఐదేకరాలు పొలం కౌలుకు తీసుకుని గత రెండేళ్లుగా మిరప, వరి వగైరా పంటలు సాగు చేస్తున్నాడు. గత రేండేళ్లుగా పంటలు పండల అప్పులు తీరక ఆర్థి క ఇబ్బందులతో మనస్థాపం చెంది కుటుంబసభ్యుల పొలం వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమ యంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారు. మృతునికి భార్య పద్మ ఇరువురు సంతానం ఉన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అందజేశారు.

లారీ ఢీకొని ట్రాక్టరు డ్రైవరు మృతి



మృతి చెందిన కరిముల్లా

శావల్యాపురం:గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి మార్గంలో వేగంతో వస్తున్న లారీ, ట్రాక్టరును ఢీకొన్న సంఘటనలో ట్రాక్టరు డ్రైవరు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఎస్సై చల్లా సురేష్ కథనం ప్రకారం.. పొన్నూరు మండలం దొప్పలపూడి గ్రామానికి చెందిన షేక్ కరిముల్లా (34) గుంటూరులో సోనాలిక ట్రాక్టరు కంపెనీలో డ్రైవరుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో కొత్త ట్రాక్టరు డెలివరీ ఇచ్చేందుకు మంగళవారం అర్ధ రాత్రి గుంటూరు నుంచి కర్నూలు బయలుదేరాడు. ఈ క్రమంలో మార్గమధ్యంలో శావల్యాపురం సబ్‌స్టేషను వద్ద గుంటూరు నుంచి వస్తున్న లారీ ఆదుపుతప్పి వెనుక నుంచి ట్రాక్టరును ఢీకొంది. ఈక్రమంలో ట్రాక్టరు బోల్తా పడటంతో డ్రైవరు కరిముల్లా రోడ్డుపై పడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి.108 అత్యవసర వాహనం ద్వారా క్షతగాత్రుడిని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కరిముల్లా మృతి చెందినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

• పల్లెకు ఓట్ల పండుగ!



ఐదేళ్లకొకసారి వచ్చే ఓట్ల పండుగకు గ్రామాల్లో ప్రచారం ఊపందుకుంది. అందునా నవరత్న పథకాలతో పల్లెసీమలను అభివృద్ధిబాటన పట్టించిన జగనన్న ప్రభుత్వానికి మళ్లీ తామంతా మద్దతు పలికేందుకు సిద్ధంగా ఉన్నామన్నట్లుగా గ్రామస్తులంతా నియోజకవర్గ అభ్యర్థి బొల్లాబ్రహ్మనాయుడుకి ఇలా జెండాలు, మంగళహారతులతో ఎదురేగి స్వాగతం పలుకుతున్నారు. మేళాలు, తాళాలు, తప్పెట్లు, పాటలు, నృత్యాలతో పల్లెసీమల్లో ఎన్నికల సందడి కనిపిస్తోంది.

-వినుకొండ(నూజెండ్ల)

ఘనంగా మేడే వేడుకలు



గణపవరంలో మేడే జెండా ఎగురవేస్తున్న నాయకులు

నాదెండ్ల: ఐక్య పోరాటాల ద్వారానే కార్మిక హక్కులను సాదించుకోవచ్చని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు చెప్పారు. 138వ మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని గణపవరం గ్రామ రెవిన్యూ పరిధిలోని కొత్త మార్కెట్ యార్డు ఎదురుగా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీలు, ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో సుదీర్ఘమైన పోరాటాలు, ప్రాణ త్యాగాలతో కార్మికుల హక్కులను సాధించుకోవటం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను తొలగించేందుకు ప్రయత్నించటం అన్యాయమన్నారు. కార్మికులు ఐక్య పోరాటాలతో హక్కులను కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ సీపీఐ సుభాని, యూనియన్ నాయకులు బండారు రాంబాబు, కంభంపాటి సురభయ్య, దావల అబ్రహం, సంతోష్‌రావు, రాజ్ కుమార్, బండారు హొనక్కు, సురేష్, ఆదిబాబు, శ్యాంబాబు పాల్గొన్నారు.

పేటలో 40 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎంపీ అభ్యర్థి పి అనిల్ కుమార్ , ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాదాసు పృథ్వీరాజ్, చొప్పా వీరనారాయణ, ములకలపల్లి సత్యం, మల్లా కోటి, జై కృష్ణా, సాయి తేజా, గోపి, నరసింహా రావు సహా 40 కుటుంబాలకు చెందిన వారు బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు.

గడప గడపకు వైఎస్సార్‌సీపీ ప్రచారం



నాదెండ్ల: మేజర్ పంచాయతీ గణపవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని బుధవారం నాయకులు నిర్వహించా రు. గ్రామంలోని రాజీవ్‌గాంధీ కాలనీలోని 11 ఎకరాలు, 4 ఎకరాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో వలేటి వెంకటేశ్వరరావు, కెల్లంపల్లి సుందరరావు, కాట్రు రమేష్, తులం సుధాకర్, పిల్లి సాగర్‌బాబు, షేక్ ఆదంవలి, కాటా వెంకటేశ్వర్లు, మర్రి దుర్గారావు, జ్ఞానయ్య, బొంతా బాబు, సాంబశివరావు, అనిల్, పాల్గొన్నారు.

ANNEXURE 27
(CHAPTER3, PARA3.5) FORMATS

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

FORMAT C-I

(for Candidate to publish in Newspapsrs,TV)

(As per the judgment dated 28th September,2018,ofHan'bleSupereme court in WP(civil) No,536 of 2011(public Intrest Foundation &Drs.Vs.Union of India &Anr.)

Name and address of Candidate : **KAVATI SIVA NAGA MANOHAR NAIDU,** GUNTUR WEST, GUNTUR

Name of Political Party : Yuvajana Sramika Rythu Congress Party

(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ASSEMBLY, ELECTION**

Name of Constituency : **96-CHILAKALURIPET**

I **KAVATI SIVA NAGA MANOHAR NAIDU** a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief Description of offence(s)
01	ARUNDELPET PS	CR NO-103/2012	PENDING TRAIL	188,341,143 IPC
02	LALAPET PS	CR No.146/2012	Ref as Civil Nature	423, 420, 464, IPC R/W 156 (3) Cr.P.C
03	LALAPET PS	CR No.204/2014	ACQUITTED	188 IPC
04	ARUNDELPET PS	CR No.113/2016	WITHDRAWN	143, 341, 188 IPC
05	ARUNDELPET PS	CR No.148/2016	ACQUITTED	143, 341, 188 R/W 34 IPC
06	KROSURU PS	CR No.110/2016	DISPOSED	151 Cr.P.C
07	KROSURU PS	CR No.152/2016	ACQUITTAL	143, 341, R/W 149 IPC
08	KROSURU PS	CR No.243/2018	DISPOSED	151 Cr.P.C
09	KROSURU PS	CR No.300/2018	DISPOSED	151 Cr.P.C

(B) Details about cases of conviction for criminaloffences

Sl No.	Name of Court Date (s) of Order(s)	Description of offence (s) & punishment imposed	Maximum punishment Imposed
01	NIL	NIL	NIL

Sd/- KAVATI SIVA NAGAMANOHAR NAIDU



లింగంగుంట్ల అగ్రహారంలో నిర్మించిన వైఎస్సార్ ఆరోగ్యకేంద్రం

నియోజకవర్గ ముఖచిత్రం
నరసరావుపేట

నేతల అడ్డ నరసరావుపేట గడ్డ

- ఉద్దండులు ఉద్భవించిన సీమ
- విద్యకు పుట్టినిల్లు
- జగనన్న పాలనలో కొత్తజిల్లాగా ప్రకటన
- రూ.2,467 కోట్లతో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా సంక్షేమం, అభివృద్ధి పనులు

నరసరావుపేట: రాజకీయ ఉద్దండుల కోట.. విద్యా కేంద్రానికి చిరునామా నరసరావుపేట నియోజకవర్గం. అట్లూరు అనే కుగ్రామంతో 227 ఏళ్ల క్రితం ప్రారంభమై జమిందారు రాజామల్రాజు నరసింహారావు పేరుపై నరసరావుపేటగా ఏర్పడింది. 1797లో ప్రారంభమై 1997లో ద్విశతాబ్ది ఉత్సవాలు జరుపుకుంది. నియోజకవర్గంలో రొంపిచర్ల, నరసరావుపేట మండలాలతో పాటు 38 వార్డులతో కూడిన పురపాలక సంఘం ఉంది. గేట్‌వే పల్నాడుగా ఉన్న నియోజకవర్గానికి నాలుగువైపులా సత్తెనపల్లి, వినుకొండ, చిలకలూరిపేట నియోజకవర్గాలున్నాయి. పురపాలక సంఘం 2015 నాటికి వందేళ్లు పూర్తి చేసుకుంది.. 1980లో ఫస్ట్ గ్రేడ్ పురపాలక సంఘంగా ఎదిగింది. పల్నాడు రోడ్డు, స్టేషన్ రోడ్డు, సత్తెనపల్లి, వినుకొండ, గుంటూరు రోడ్లు, కోటప్పకొండ రోడ్లలో సెంట్రల్ డివైడర్లు, లైటింగ్ ఏర్పాటుతో నివాస గృహాలు పెరిగాయి. రాజకీయంగాను, విద్యాకేంద్రంగా, వ్యాపార కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతూ 2022 నాటికి పల్నాడు జిల్లాకు కేంద్రంగా తయారైంది. ప్రభుత్వం, ప్రైవేటు, జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలతో పాటు పలు ప్రైవేటు ఇంజినీరింగ్, ఫార్మసీ, పీజీ, డిగ్రీ, ఇంటర్ కళాశాలలతో 30 వేల మంది విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నాయి.


కోటప్పకొండలో వేంచేసియున్న త్రికోటేశ్వరస్వామి

దేవాలయాలు, చర్చీలు, మసీదులు అభివృద్ధి ఇలా...

- రూ.11.30 కోట్ల వ్యయంతో కోటప్పకొండలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశారు.
- రూ.17 కోట్లతో మెయిన్‌రోడ్డు విస్తరణ, రూ.8 కోట్లతో అనుసంధాన రోడ్లు ఏర్పాటు చేసి తిరునాళ్లకు అంతరాయం లేకుండా చేశారు.
- అలాగే ఇసప్పాలెం గ్రామంలోని మహంకాళి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ.9 కోట్లు గ్రాంట్ మంజూరు చేసింది. ప్రస్తుతం పనులు సాగుతున్నాయి.
- అలాగే విప్పర్లరెడ్డిపాలెం, సంతగుడిపాడు, రొంపిచర్లలలో శివాలయాలు, మర్రిచెట్టు పాలెంలో రూ.10 లక్షలతో రామాలయం, అమీనాబాద్‌లో మూలాంకురేశ్వరి ఆలయం, పట్టణంలోని పులుపులవారి వీధిలో రూ.40 లక్షలు, విప్పర్లపల్లిలో టీటీడీ నిధులు రూ.20 లక్షలతో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నారు.
- పట్టణ నడిబొడ్డున రూ.2 కోట్లతో మసీదు, రూ.3.5 కోట్లతో జామియా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలను పూర్తి చేస్తున్నారు.
- పెట్లూరివారిపాలెం, యలమంద, గోగులపాడు, కర్లకుంట గ్రామాలలో చర్చిల నిర్మాణం చేపట్టారు. షాదీఖానాను రూ.21 లక్షలతో ఆధునీకరించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి తన సొంతంగా రూ.10 లక్షల నిధులతో మసీదులు బాగు చేయించటం విశేషం.
- జలజీవన్ మిషన్‌లో భాగంగా నరసరావుపేట, రొంపిచర్ల మండలాల్లోని 67 గ్రామాలకు ఇంటింటికీ తాగునీరు అందించేందుకు పనులు శరవేగంగా నిర్వహిస్తున్నారు.

ఓటర్ల వివరాలు ఇలా

మొత్తం ఓటర్లు : 2,32,778

పురుషులు 1,13,152

స్త్రీలు 1,19,596

ట్రాన్స్‌జెండర్లు 30

దివ్యాంగులు 2080

మొత్తం పోలింగ్ బూత్‌లు 245

80 ఏళ్లకు పైబడిన వారు 4042



జగనన్న పాలనలో అభివృద్ధి ఇలా...

- నియోజకవర్గ ప్రాంత వాసుల 75 ఏళ్ల కలను సాకారం చేస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆశీస్సులతో, డాక్టర్ గోపిరెడ్డి కృషితో 2022లో పల్నాడు జిల్లా కేంద్రంగా ఏర్పడింది. ఎస్ఎస్సీ కాలనీలో అందుబాటులో ఉన్న స్థలాలను, భవనాలను వినియోగించుకుని కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలతో పాటు పలు జిల్లా విభాగ కార్యాలయాలతో చక్కని రూపు తీసుకొచ్చారు.
- నియోజకవర్గంలో 56 గ్రామాలు ఉంటే 42 గ్రామాల్లో రూ.16.35 కోట్లతో గ్రామ సచివాలయాలు ఏర్పాటయ్యాయి.
- 31 గ్రామాల్లో రూ.6.75 కోట్లతో రైతుభరోసా కేంద్రాలు, 36 గ్రామాల్లో రూ.6.85 కోట్లతో హెల్త్ క్లినిక్‌లు, 28 గ్రామాల్లో రూ.6.14 కోట్లతో మిల్క్ సెంటర్లు, నాలుగు చోట్ల రూ.6.07 కోట్లతో ప్రైమరీ హెల్త్ సెంటర్లు, రూ.80 లక్షలతో ఒక చోట అర్బన్ హెల్త్‌కేర్ సెంటర్ ఏర్పాటయ్యాయి.
- పేదలందరికీ ఇళ్లు పథకంలో 13,431 మందికి ఇళ్ల పట్టాలు అందజేశారు.
- పట్టణంలోని ఓ కళాశాల అద్దె భవనాల్లో ప్రారంభమైన జేఎన్‌టీయూ-ఎన్ కళాశాలకు ప్రభుత్వ నిధుల నుంచి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కేటాయించిన రూ.150 కోట్లతో నరసరావుపేట మండలంలోని కాకాని గ్రామం వద్ద 85 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం జరిగింది.
- ఎన్నో ఏళ్లనాటి లింగంగుంట్ల పుష్పగిరి పీఠం అగ్రహారం భూముల సమస్యకు పరిష్కారం తెచ్చారు.
- రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామ పరిధిలో వెటర్నరి పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.
- నాడు-నేడుతో 91 పాఠశాలలను రూ.31 కోట్లతో అభివృద్ధి చేశారు.

రాజకీయ పోరు

నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలుపొందిన వారు రాష్ట్రం రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారు. నల్లపాటి వెంకటరామయ్య ఆంధ్ర రాష్ట్రానికి తొలి స్పీకర్‌గా పనిచేయగా, కాసు బ్రహ్మానంద రెడ్డి రాష్ట్రానికి ఏడేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. కాసు కృష్ణారెడ్డి మంత్రిగా వ్యవహరించారు. ఆయన తండ్రి కాసు వెంగళరెడ్డి రాజ్యసభ సభ్యునిగాను, జిల్లా పరిషత్ అధ్యక్షుడిగా వ్యవహరించి జిల్లా రాజకీయాలను శాసించారు. అలాగే కోడెల శివప్రసాదరావు మంత్రివర్గంలో వివిధ శాఖలను నిర్వహించి నూతన రాష్ట్ర అసెంబ్లీకి తొలి స్పీకర్‌గా వ్యవహరించారు. మొదటి నుంచి నియోజకవర్గం నుంచి పోటీచేసిన వారిలో ప్రజలు అత్యధికంగా కాంగ్రెస్, వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు పట్టం కట్టారు. టీడీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీకి ఐదుసార్లు విజయం చేకూర్చారు. 2019 వరకు 15 సార్లు ఎన్నికలు జరగ్గా తొమ్మిదిసార్లు కాంగ్రెస్, వైఎస్సార్ సీపీ అభ్యర్థులు, ఐదుమార్లు టీడీపీ అభ్యర్థి విజయం సాధించారు. అత్యధికంగా రెడ్డి, కమ్మ అభ్యర్థుల మధ్యనే పోటీ జరిగింది. 1952లో 79,392 ఓటర్లు ఉండగా మద్రాసు రాష్ట్రంలో ఈ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ తరపున నల్లపాటి వెంకట రామయ్య, ఆంధ్ర రాష్ట్రంలో 1955లో వెంకట రామయ్య ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్‌లో 1962లో 85,187 మంది ఓటర్లు ఉండగా, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున చాపలమడుగు రామయ్య చౌదరి, 1967లో కాసు బ్రహ్మానంద రెడ్డి, 1972లో దొండేటి కృష్ణారెడ్డి, 1978లో కాసు వెంకట కృష్ణారెడ్డి ఎమ్మెల్యేలుగా తమ ప్రత్యర్థులపై గెలుపొందారు. 1983లో 1,33,676 మంది ఓటర్లతో ఎన్నికలు జరగ్గా టీడీపీ ఆవిర్భావంతో విజయం సాధించిన డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆ తర్వాత జరిగిన నాలుగుమార్లు వరుసగా 1985, 1989, 1994, 1999లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత 2004, 2009లో మళ్లీ కాసు వెంకట కృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావంతో 2014, 2019 డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజయం సాధించారు.



రొంపిచర్ల మండలం రెడ్డిపాలెం గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

పరోక్ష నగదు ద్వారా పొందిన వారు

పథకం	లబ్ధిదారులు	సొమ్ము
పేదలందరికీ ఇళ్లు	14,700	18.5 కోట్లు
జగనన్న విద్యాకానుక	12,401	7.3 కోట్లు
8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు	2,911	2.1 కోట్లు
జగనన్నతోడు	6,824	7.8కోట్లు
జగనన్న గోరుముద్ద	10,883	10.1 కోట్లు
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	11,783	19.2 కోట్లు
బియ్యం కార్డులు	46,714	95.2 కోట్లు
కంటి వెలుగు	359	12 లక్షలు
ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా...		
జగనన్న అమ్మఒడి	21,113	95.7 కోట్లు
జగనన్న విద్యాదీవెన	38,413	62.5 కోట్లు
జగనన్న వసతి దీవెన	16,355	29.5 కోట్లు
జగనన్న విదేశీ విద్యాదీవెన	35	50 లక్షలు
వైఎస్సార్ రైతు భరోసా	25,004	117.3 కోట్లు
ఉచిత పంటల బీమా	2,796	3.2 కోట్లు
సున్నా వడ్డీ పంట రుణాలు	6,074	2.7 కోట్లు
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	775	87 లక్షలు
మృత్స్యకార భరోసా	2	16 లక్షలు
వైఎస్సార్ పింఛన్ కానుక	33,852	258.2 కోట్లు
వైఎస్సార్ చేయూత	12,472	69.8 కోట్లు
వైఎస్సార్ ఆసరా	50,355	108 కోట్లు
వైఎస్సార్ సున్నా వడ్డీ	38,141	7.5 కోట్లు
వైఎస్సార్ కాపు నేస్తం	1,435	7.2 కోట్లు
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	6,245	21.1 కోట్లు
కల్యాణమస్తు, షాదీతోఫా	73	47 లక్షలు
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	16,307	36.5 కోట్లు
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	23,702	4.7 కోట్లు
హౌసింగ్	6407	13.6 కోట్లు
వైఎస్సార్ బీమా	516	7.4 కోట్లు
వైఎస్సార్ వాహన మిత్ర	1789	5.6 కోట్లు
జగనన్న చేదోడు	2,731	8.1 కోట్లు
కోవిడ్ సమయంలో ఆర్థిక సహాయం	47,176	4.4 కోట్లు
జగనన్న తోడు	5,154	2.9 కోట్లు

నియోజకవర్గ ప్రత్యేకతలు

- కోట్పప్పకొండ ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతుంది. ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వదినంగా ఇక్కడ నిర్వహించే మహాతిరునాళ్లను రాష్ట్ర పండుగగా గుర్తించారు. తిరునాళ్లకు లక్షల సంఖ్యలో భక్తులు రావటంతోపాటు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ ప్రభలు నిర్మించి కొండకు తీసుకుని రావటం, వివాహమైన నూతన జంటలు త్రికోటేశ్వర స్వామిని దర్శించుకోవటం కూడా ఈ ప్రాంత ప్రజలకు ఆనవాయితీ.
- జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఆరేళ్లక్రితం ఏర్పడిం ది. కాకాని గ్రామ సమీపంలో 85 ఎకరాల్లో కళాశాల నిర్మాణం శరవేగంగా జరుగుతుండగా క్లాసులు నిర్వహిస్తున్నారు. దీంతో పాటు 2000 ఏడాది నుంచి మండల పరిధిలో ఐదు ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు, మూడు ఫార్మసీ కళాశాలలు విద్యకు కేరాఫ్‌గా నిలిచాయి.
- 1960 నుంచి నడుస్తున్న ఎస్ఎస్ఎన్ కళాశాల ఇంటర్, డిగ్రీ, పీజీ చదువులకు నిలయంగా ఉంది.

వార్డుల్లో వైఎస్సార్ సీపీ ప్రచారం విస్తృతం

ప్రచారంలో డాక్టర్ గోపిరెడ్డి సుష్మిత, డాక్టర్లు, బంగారు వర్తకులు

నరసరావుపేట: ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో పార్టీల ప్రచారంతో పట్టణం సందడిగా తయారైంది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పట్టణంలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఎర్రని ఎండ, వడగాల్పుల్లో ప్రచారం చేశారు. పార్లమెంటు, అసెంబ్లీలకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ డాక్టర్ గోపిరెడ్డి సుష్మితారెడ్డితో పాటు పలువురు డాక్టర్లు, వెండి, బంగారు నగల వర్తకులు, నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డాక్టర్ సుష్మితారెడ్డి 31వ వార్డు మహాలక్ష్మి నగర్‌లో ప్రచారం చేయగా, ప్రకాష్‌నగర్ 14వ వార్డులో డాక్టర్లు, మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్ సెంటర్‌లో బంగారు, వెండి వర్తకులు స్థానిక పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఇంటింటికీ, షాపులకు తిరుగుతూ పార్టీకి మద్దతు తెలియచేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కారుమంచి మీరావలి, డాక్టర్ ఎస్.హనిమిరెడ్డి, ఇప్పల దానారెడ్డి, కొత్తూరి కిషోర్‌బాబు, బండి వెంకటేశ్వరరెడ్డి, కాపులపల్లి ఆదిరెడ్డి, అత్తలూరి వెంకటేశ్వర్లు, చీతిరాల గురుపెద్దన్న, దివ్వెల రామకృష్ణ, వెలుగోటి సంజీవరెడ్డి, పెనుగొండ ప్రతాప్, దేసు రజని, చిన్నపరెడ్డి బ్రహ్మారెడ్డి, దేశిరెడ్డి మస్తాన్‌రెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ల వ్యవస్థ కావాలంటే...

నరసరావుపేట: సంక్షేమ పథకాలు వలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి చేరాయని, అందువలన వలంటీర్ల వ్యవస్థ కావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 7, 8, 33, 34వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోటప్పకొండ రోడ్డు, ఇస్లాంపేట, వెంగళరెడ్డి నగర్, సత్తెనపల్లిరోడ్డులోని ఇందిరానగర్, బీసీ కాలనీ, రెడ్లబజారు, హోసన్నమందిరం, చాకిరాల మిట్ట, వెంకటేశ్వర స్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల వీధుల్లో ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో ప్రచార రథంపై నుంచి, మరికొన్ని ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకొని మద్దతు పలకాలని కోరారు. ఈసందర్భంగా పలువురితో మాట్లాడుతూ పింఛన్లు ఒకటవ తేదీనే ఇంటివరకు తీసుకురావాలంటే వలంటీర్లను ఎన్నుకోవాలన్నారు. కరోనా సమయంలో కూడా ఇళ్లవరకు పథకాలు అందాయంటే వలంటీర్లే కారణమని పేర్కొన్నారు.


ఎనిమిదవ వార్డు ప్రచారంలో ఫ్యాన్‌గుర్తు చూపిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

పార్టీలో 30 మంది మహిళలు చేరిక

ఈసందర్భంగా 33వ వార్డు ప్రచారంలో ఆ వార్డుకు చెందిన 30 మంది మహిళలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే గోపిరెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణ కన్వీనర్ ఎస్.ఏ.హనీఫ్, మాజీ కౌన్సిలర్లు ఏలూరి సుబ్బారెడ్డి, సయ్యద్ మహబీ్బ, సయ్యద్ బాజి, షేక్ కరిముల్లా, సయ్యద్ ఖాజా, ముక్కు నరసింహారెడ్డి, ఇమాంసా, షేక్ గౌస్, ఆదం, ఎం. భాస్కరరెడ్డి, షేక్ ఖాజా, మర్రిపూడి రాంబాబు, బొమ్ము కృష్ణారెడ్డి, కంచర్ల రామకోటేశ్వరరావు, గుదే శివయ్య, విట్నాల అశోక్, నాగిశెట్టి బ్రహ్మం, నాగరాజు, తిన్నలూరి వాసు, తదితరులు పాల్గొన్నారు.


మెయిన్‌బజారులో ప్రచారం చేస్తున్న బంగారు, వెండి వర్తకులు, పార్టీ నాయకులు


31వ వార్డు బరంపేటలో ప్రచారం చేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి సుష్మితారెడ్డి, నాయకులు

ఆ.. గ్రామాల్లో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేయండి

నరసరావుపేట: నియోజకవర్గంలోని కర్లకుంట, తుంగపాడు, పరిగటిచెర్ల, ఇక్కుర్రు, కేశనపల్లి, యల్లమంద, ఇస్సప్పాలెం గ్రామాల బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు స్వేచ్ఛగా ఓటువేసేందుకు ఆయా గ్రామాల్లో ప్రత్యేకమైన బందోబస్తు, సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నాయవాదులు కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. తాము కోరిన ఏర్పాట్లు లేకుంటే టీడీపీ మూకల దాడిచేసి వారిని భయభ్రాంతులకు గురిచేసి పోలింగ్ కేంద్రాలకు రానీయకుండా అడ్డుకుంటారని పేర్కొన్నారు. గతంలో జరిగిన సంఘటనలను ఉదహరిస్తూ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. లీగల్ సెల్ అధ్యక్షుడు ఆరె.శ్రీనివాసరెడ్డి మద్ది సుభాషిణి పాల్గొన్నారు. అంతేకాకుండా ఇదే విషయాన్ని చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ ఆంధ్రప్రదేశ్ వారికి కూడా విజ్ఞాపనలు అందజేశామని వారు తెలిపారు.

గురివింద రాజకీయాలు మానుకో

హితవు పలికిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: టీడీపీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు చిల్లర మనస్తత్వంతో మద్యం బాటిల్, పనులు ఇప్పిస్తానంటూ చిల్లర పనులకు పాల్పడుతున్నాడని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో 23వ వార్డుకు చెందిన పలువురు పెయింటర్లకు కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల వైఎస్సార్ సీపీ అభిమానులైన వీరికి మద్యం బాటిళ్లు ఇచ్చి పెయింటర్లుగా పని చూపెడతామని ఆశచూపించి అరవిందబాబు తన పార్టీ కండువాలను కప్పాడన్నారు. ఇటువంటి చిల్లర పనులకు పాల్పడుతూ పట్టణంలో అందరూ తమ పార్టీలో చేరుతున్నారనే భావన కల్పిస్తున్నాడన్నారు. తాను 2 వేల కోట్లు సంపాదించానని తప్పుడు ప్రచారం చేశాడని, అతనిపై కోర్టులో పరువు నష్టం దావా దాఖలు చేయటం జరిగిందన్నారు.


పార్టీలో చేరిన వారితో డాక్టర్ గోపిరెడ్డి

మల్లిఖార్జున రావుకు ఉపాధ్యాయరత్న పురస్కారం

రొంపిచర్ల: మండలంలోని కొత్తపల్లి గ్రామ ఎంపీపీ ఎస్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న యనుముల మల్లిఖార్జునరావుకు విజయవాడ అరబిందో సొసైటీ ఇన్నోవేటు టీచర్ అవార్డ్‌ను అందించింది. రూపాంతర విద్యలో మల్లిఖార్జునరావు చేసిన కృషికి గాను ఈ అవార్డ్‌ను అందించారు.

